విలేకరులు కావలెను
మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189

TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA



హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల బుధవారం 14 మే 2025 పేజీలు : 5 వెల : 2.00

## తెలంగాణను ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా

# మార్చుకుందాం సీఎం రేవంత్ రెడ్డి




తెలంగాణ ఆర్థిక వృద్ధి, పెట్టుబడులు, ఉద్యోగ కల్పనతో పాటు అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. 2023 డిసెంబర్ నుంచి ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రం రూ. 3 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించిందని, లక్షకు పైగా ఉద్యోగాలు కల్పించిందన్నారు. దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ సమావేశం, ఇతర దేశాల్లో పారిశ్రామికవేత్తలతో చర్చల ద్వారా తెలంగాణ పెట్టుబడులను ఆకర్షించడంలో దేశంలోనే అగ్రస్థానంలో ఉందని పేర్కొన్నారు. నానక్‌రామ్‌గూడలో సోనాటా సాఫ్ట్‌వేర్ కొత్త ఆఫీస్?ను సోమవారం సీఎం రేవంత్? ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణను ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా, హైదరాబాద్‌ను అద్భుత నగరాల్లో ఒకటిగా తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు. ఈ ప్రయత్నంలో అందరూ భాగస్వాములు కావాలని, హైదరాబాద్ అభివృద్ధిని ప్రపంచానికి చాటాలని సీఎం కోరారు. హైదరాబాద్ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లకు కేంద్రంగా ఎదుగుతున్నదని.. ముఖ్యంగా సాఫ్ట్‌వేర్, లైఫ్ సైన్సెస్, ఏఐ డేటా సెంటర్లలో హైదరాబాద్ ముందుందని తెలిపారు. మైక్రోసాఫ్ట్, కాగ్నిజెంట్, హెచ్‌సీఎల్ టెక్, ఇన్ఫోసిస్, విప్రో వంటి అంతర్జాతీయ ఐటీ కంపెనీలు హైదరాబాద్‌లో తమ కార్యకలాపాలను విస్తరించాయని పేర్కొన్నారు. హైదరాబాద్‌కు అంతర్జాతీయంగా గుర్తింపు లభిస్తున్నదని, ప్రస్తుతం మిస్ వరల్డ్ పోటీలు ఇక్కడే జరుగుతున్నాయని ఆయన అన్నారు. భవిష్యత్తులో మరిన్ని అంతర్జాతీయ కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. అనేక రంగాల్లో దేశంలోనే మొదటి స్థానంలో తెలంగాణ ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వ నివేదికల ప్రకారం పోలీసింగ్, చట్ట అమలు, ద్రవ్యోల్బణ నియంత్రణ, ఉద్యోగ కల్పన, పన్నుల వసూళ్లలో రాష్ట్రం అగ్రగామిగా ఉందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం స్వయం సహాయక సంఘాల ద్వారా 66 లక్షల మందికి పైగా మహిళలకు సహాయం చేస్తున్నదని, ఇది దేశంలోనే అతిపెద్ద స్టార్టప్ ఫండింగ్ అండ్ మెంటరింగ్ కార్యక్రమం అని సీఎం రేవంత్ వివరించారు.

# సరస్వతీ పుష్కరాలకు వేలాయే...


## భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సదుపాయాలు




తెలంగాణల జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం లో సరస్వతీ పుష్కరాలు జరగనున్నాయి. 12 ఏళ్లకోసారి నిర్వహించే ఈ పుష్కరాలు ఈ ఏడాది రేపటి నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ పుష్కరాలకు తెలంగాణతో పాటు ఏపీ, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, కర్ణాటక నుంచి కూడా ఆ భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తారు. ప్రధానంగా ఈ కాలేశ్వరం వద్ద త్రివేణి సంగమం సరస్వతి నది అంతర్వాహినిగా ప్రవహిస్తుందని నమ్ముతారు. దక్షిణ భారతదేశంలో సరస్వతి పుష్కరాలు జరిగే ఏకైక పుణ్యక్షేత్రం కాళేశ్వరం కూడా కావడం అత్యంత విశేషం సంతరించుకున్నది. రూ. 25 కోట్లు మంజూరు. ఇక ఈ ఏడాది 2025 తెలంగాణలోని కాళేశ్వరం సరస్వతి పుష్కరాలు మే 15వ తేదీ నుంచి 26వ తేదీ వరకు అంటే 12 రోజుల పాటు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ప్రధానంగా ఈ పుష్కరాలు గోదావరి, ప్రాణహిత, సరస్వతి నదుల సంఘమం అయిన కాళేశ్వరం వద్ద జరుగుతుంది. ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం ఈ పుష్కరాలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మౌలిక సదుపాయాలు కల్పిస్తోంది. డ్రైనేజీ వ్యవస్థ, రోడ్డు విస్తరణ అన్ని సౌకర్యాలు చేపట్టింది. ప్రధానంగా ఈ పుష్కరాలకు తెలంగాణ ప్రభుత్వం రూ. 25 కోట్లు మంజూరు చేసింది. పూజలు..ఇక్కడ భక్తులు పుష్కర సమయంలో ప్రత్యేక పూజలు అమ్మవారికి నిర్వహిస్తారు. పుణ్యస్నానాలు చేసి హెూమం వంటివి నిర్వహిస్తారు. సరస్వతి నదిలో స్నానం చేయటం వల్ల పాపములు నశించిపోతాయని నేను విశ్వసిస్తారు. ఈ నేపథ్యంలో ఎక్కువ శాతం మంది భక్తులు దేశం నలుమూలల నుంచి కూడా వచ్చే అవకాశం ఉంది. ప్రధానంగా దక్షిణ భారతదేశంలో సరస్వతి పుష్కరం ఇది ఒకటే కాబట్టి అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. హైదరాబాద్ నుంచి ప్రత్యేక బస్సులు..ఇక ఈ సరస్వతి పుష్కరాలకు హైదరాబాద్ నుంచే వెళ్లే భక్తులకు తీపి కబురు అందించింది. హైదరాబాద్ నుంచి నేరుగా కాళేశ్వరానికి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసింది. సరస్వతి పుష్కరాలకు భక్తుల సౌకర్యార్థం హైదరాబాద్ సిటీ నుంచి కాళేశ్వరానికి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు టీజీఎస్ఆర్టిసి తెలిపింది.

## రాజీవ్ వికాసం స్కీమ్‌కు సిబిల్ స్కోర్‌తో

# ఎలాంటి సంబంధం లేదు




తెలంగాణ రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం స్కీమ్ను తీసుకొచ్చిన విషయం తెలిసిందే. సిబిల్ స్కోర్ ఆధారంగా లబ్ధిదారులను ఎంపిక చేస్తారని ప్రచారం జరగడంతో యువతలో ఆందోళన నెలకొంది. గ్రామ యువతకు సిబిల్ స్కోర్ పై పెద్దగా అవగాహన ఉండదని.. స్కీమ్ గైడ్ లైన్స్?లో ఈ అంశాన్ని చేర్చొద్దని పలువురు డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రమంలో రాజీవ్ యువ వికాసం స్కీముపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క క్లారిటీ ఇచ్చారు. సిబిల్ స్కోర్?తో రాజీవ్ వికాసం స్కీమ్‌కు ఎలాంటి సంబంధం లేదని ఆయన స్పష్టం చేశారు. అవగాహన లేని కొన్ని సోషల్ మీడియా, ఇతర సంస్థలు సిబిల్ స్కోర్ విషయంలో తప్పుడు ప్రచారం చేస్తున్నాయని అన్నారు. ఈ స్కీమ్‌కు సంబంధించి మండల స్థాయిలో ప్రాసెస్‌ను ప్రారంభమైందని.. జూన్ రెండవ తేదీ కల్లా లబ్ధిదారులకు మంజూరు లెటర్లు అందజేస్తామన్నారు. నిరుద్యోగ యువత తలెత్తుకొని బతికెందుకు రాజీవ్ యువ వికాస పథకాన్ని తీసుకొచ్చామని చెప్పారు.

## తెలుగు రాష్ట్రాల ప్రజలకు గుడ్ న్యూస్

# రాష్ట్రంలో వర్షాలు కురిసే అవకాశం




సూర్యుడి ప్రతాపనికి రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో ఉదయం పది దాటిందంటే చాలు ఇండ్లనుంచి బయటికి వెళ్లే పరిస్థితి లేదు. ఈ క్రమంలో వాతావరణ శాఖ తెలుగు రాష్ట్రాల ప్రజలకు గుడ్ న్యూస్ చెప్పింది. రానున్న నాలుగు రోజుల్లో తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. సముద్రంలో అల్పపీడన ద్రోణి కారణంగా మంగళవారం నుంచి నాలుగు రోజుల పాటు తెలంగాణ రాష్ట్రంలో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. మంగళవారం, బుధవారం, గురువారం రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో గంటకు 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలతో వర్షాలు కురిస్తాయని అంచనా వేసింది. మరికొన్ని జిల్లాల్లో వడగండ్ల వాన కురిసే అవకాశం ఉందని పలు జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది వాతావరణ శాఖ. రాగల మూడురోజుల్లో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే రెండు నుంచి మూడు డిగ్రీలు తగ్గే అవకాశం ఉందని తెలిపింది. మంగళవారం నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాల్లో 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులతో కూడిన వడగళ్ల వర్షం కురిసే అవకాశం ఉందని ఐఎండీ హెచ్చరించింది. ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. మంగళవారం వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాలలో 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులతో కూడిన వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, కొమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, నాగర్కర్నూల్ జిల్లాల్లో ఈదురు గాలులు గాలి వేగం గంటకు 40-50 కి.మీతో కూడిన వర్షాలు అక్కడక్కడ కురిసే ఛాన్స్ ఉందని ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలలో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులు (గాలి వేగం గంటకు 30-40 కి.మీ)తో కూడిన వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని తెలిపింది.

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA




| S.No | Solar System Capacity | Total Project Cost (Customer To Pay Vendor) | DISCOM Feasibility Charges (Pay Online) | Govt. Subsidy (Will be credited to Customer A/C) | Effective Cost for Customer after Receiving Subsidy |
|---|---|---|---|---|---|
| 1 | 1 KW | ₹ 83,000/- | ₹ 2,950/- | ₹ 30,000/- | ₹ 55,950/- |
| 2 | 2 KW | ₹1,44,000/- | ₹ 2,950/- | ₹ 60,000/- | ₹ 86,950/- |
| 3 | 3 KW | ₹2,06,400/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 1,31,350/- |
| 4 | 4 KW | ₹2,59,600/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 1,84,550/- |
| 5 | 5 KW | ₹3,24,500/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 2,49,450/- |
| 6 | 6 KW | ₹3,89,400/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 3,14,350/- |
| 7 | 7 KW | ₹4,54,300/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 3,79,250/- |
| 8 | 8 KW | ₹5,19,200/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 4,44,150/- |
| 9 | 9 KW | ₹5,84,100/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 5,09,050/- |
| 10 | 10 KW | ₹6,49,000/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 5,73,950/- |

## పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత పోషకులదే...



**– జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నదీమ్ అహ్మద్**

**జైనూర్: మే 13 ( మన వార్త )** ప్రతినిధి పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత పోషకులదేనని ఆసిఫాబాద్ జిల్లా నాటి సంక్షేమ శాఖ అధికారి నదీమ్ అహ్మద్ అన్నారు. మంగళవారం ఆసిఫాబాద్ జిల్లా జైనూరు మండల కేంద్రంలో ఉన్న మైనారిటీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎండబ్ల్యూఓ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీ విద్యార్థుల కోసం నాణ్యమైన విద్య అందించేందుకు రాష్ట్రంలో మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేసిందని, ఈ పాఠశాలల్లో అన్ని వసతులతో పాటు నాణ్యమైన విద్య బోధన జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ వారి వారి పిల్లలను మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలో చేర్పించి ఉన్నత చదువులు చదివిపించి విద్య వంతులుగా తీర్చిదిద్దాలన్నారు. కాగజ్నగర్ లో ఉన్న బాలుర మైనారిటీ పాఠశాలలో ఇంటర్ వరకు ప్రవేశాలు అందుబాటులో ఉన్నా యని, బాలికల కోసం ఆసిఫాబాద్, జైనూర్ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలు ఉన్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల ఆర్ ఎల్ సి పుష్పలత, అకాడమిక్ కోఆర్డినేటర్ రిజ్వాన్, పాఠశాల ప్రిన్సిపాల్ మల్లేశ్వరి,జిల్లా పరిషత్ మాజీ కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ అబు తాలిబ్,సన్ రైజ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడుషేక్ జమీల్, మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షుడు శేఖ్ రషీద్,మాజీ మండల కో ఆప్షన్ సభ్యుడు ఫిరోజ్ ఖాన్, నాయకులు షేక్ హైదర్, ఖదీర్,ఇక్బాల్, మౌలానా దస్తగిర్, తదితరులున్నారు.

## సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం..



**చందుర్తి మండలం మే 13 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)**

చందుర్తి మండలం అనంతపల్లి గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను మంగళవారం బీజేపీ నాయకులు ప్రారంభించారు. కేంద్ర సహాయ శాఖ మంత్రి బండి సంజయ్ కుమార్ సహాయంతో ఎన్ఆర్ఈజిఎస్ నిధుల కింద రూపాయలు 5 లక్షలు మంజూరు చేయగా సీసీ రోడ్డు పనులు చేస్తున్నట్టు తెలిపారు. గ్రామానికి నిధులు కేటాయించడం పట్ల బీజేపీ నాయకులు, గ్రామస్థులు కేంద్రమంత్రికి, వేములవాడ ఇంచార్జ్ చిన్నమనేని వికాస్ రావ్ కి జిల్లా అధ్యక్షుడు రెడ్డ బోయిన గోపి కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఐతం సాగర్, ఐతం వంశీ,అంజయ్య, శంకరయ్య శ్రీనివాస్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం...




**నార్సింగ్ మే 13(మన వార్తా ప్రతినిధి నరేందర్)**

నార్సింగి మండలం జాప్తి శివునూర్ విద్యుత్ ఉపకేంద్రం పరిధిలోని జాప్తి శివునూర్,కాసులాపూర్, శంకాపూర్ గ్రామాలలో బుధవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ ఏఈ సీ.హెచ్ స్వామి తెలిపారు. బుధవారం ఉదయం 8 గం నుండి మధ్యాహ్నం 12 గం వరకు 33/11కేవీ జప్తి శివనూర్ విద్యుత్ సబ్ స్టేషన్ లో మరమ్మత్తులు చేయనున్నామని,అందువల్ల విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని,కావున విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్..



**-పలు అంశాలను ముఖ్యమంత్రితో చర్చించిన ప్రభుత్వ విప్...**

**వేములవాడ , మే 13 (మన వార్త ప్రతినిధి నందు రావు)**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ హైదరాబాద్ లో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన ఆలయ అభివృద్ధి పై, జిల్లాకు సంబంధించిన పలు అంశాలపై ముఖ్యమంత్రితో చర్చించడం జరిగింది.ఆలయ అభివృద్ధికై ఇటీవల శృంగేరి పీఠం వెళ్లి అనుమతులు తీసుకొని రావడం జరిగిందని త్వరలోనే టెండర్ ప్రక్రియ పూర్తి కానున్నట్లు తెలిపారు. అలాగే జరుగుతాన్న పరిణామాలు వారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది.కాగ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి త్వరితగతిన అభివృద్ధి పనులు ప్రారంభించాల్సిందిగా సూచించారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన మెదక్ ఆర్డిఓ రమాదేవి



**-కొనుగోలు వేగవంతం చేయండి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలి రమాదేవి...**

**-చిన్న శంకరంపేట...**

**మే 13 (మన వార్త ప్రతినిధి నరేందర్)**

చిన్న శంకరంపేట మండల కేంద్రంలో స్థానిక పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మెదక్ ఆర్డిఓ పరిశీలించారు, తూకం చేస్తున్న కాంటాను ఆమె తనకి చేసి పలు రికార్డులను పరిశీలించారు, ధాన్యం కొనుగోలు వివతం చేయాలని ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు తరలించాలని తరలించిన ధాన్యానికి సంబంధించిన వివరాలను క్యాబ్లో వెంటనే నమోదు చేయాలని ఆమె నిర్వాహకులకు సూచించారు, రైతులు విక్రయించిన ధాన్యానికి త్వరలోనే వాళ్ళ ఖాతాలో డబ్బులు జమచేయడం జరుగుతుందని ఆమె అన్నారు, తూకంలో ఎలాంటి అవకతవకలకు పాల్పడకూడదని ఒకవేళ అలాంటి ఫిర్యాదులు వస్తే చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ మన్నన్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజు,సొసైటీ సీఈఓ రమేష్, తదితరులు పాల్గొన్నారు,

## కొనుగోలు కేంద్రాల వద్ద అవకతవగలకు పాలు పడితే కఠిన చర్యలు తప్పవు



**-మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్...**

**-చిన్న శంకరంపేట...**

**మే 13(మన వార్త ప్రతినిధి నరేందర్)**

మెదక్ జిల్లాలో ఐకెపి మరియు పిఎసిఎస్ ఆధ్వర్యంలో మొత్తం 400 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, సుమారు మూడు లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని అంచనా వేయడం జరిగిందని, దానికి అనుగుణంగా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, ఇప్పటివరకు 1,50,000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు చిన్న శంకరంపేట మండలంలోని ఎస్ కొండాపూర్, గ్రామంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు, అనంతరం గవలపల్లి రైతు వేదిక వద్ద పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి వాయుపుత్ర రైస్ మిల్ గోడౌను ఆయన పరిశీలించారు, అనంతరం ఆయన మాట్లాడుతూ మెదక్ జిల్లా వ్యాప్తంగా 400 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఇప్పటివరకు 1 లక్ష 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని ఆయన తెలిపారు ఎక్కడ అవకతవకలు జరిగిన వారిపై కఠిన చర్యలు తప్పవని రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొకుండా చూసుకోవాలని ఆయన హెచ్చరించారు, ధాన్య%శీ% విక్రయించిన రైతులకు డబ్బులు కూడా ఖాతాలో జమ చేయడం జరిగిందని, రైతులు విక్రయించిన ధాన్యానికి 48 గంటలలోపే వారి ఖాతాలో డబ్బులు జమ చేయడం జరుగుతుందని తెలిపారు, రైతులను ఎవరైనా ఇబ్బందుల గురి చేసిన తూకంలో ప్రభుత్వం నిర్ణయించిన దాని కంటే ఎక్కువ తూకం చేసిన కలెక్టర్కు లేదా తహసిల్దార్ కు ఫిర్యాదు చేయాలని వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు, మరో 10 15 రోజులలో జిల్లాలో పూర్తి కొనుగోలు చేయడం జరుగుతుందని, రైతులు త్వరగా తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల వద్దకు తీసుకువచ్చి విక్రయించుకోవాలని, పండించిన ప్రతి చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని 15 రోజులలో ధాన్యం సేకరించి కొనుగోలు కేంద్రాలు మూసి వేయడం జరుగుతుందని తెలిపారు, ప్రభుత్వం పెద్ద ఎత్తున కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు ఇబ్బందులు కలగకుండా ధాన్యాన్ని సేకరించడం జరుగుతుందని, ఎవరైనా అక్రమాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తప్పవని, ఇప్పటివరకు కొనుగోలు చేసిన ధాన్యాన్ని మొత్తం మెదక్ జిల్లాలోని 71 రైస్ మిల్లులకు తరలించడం జరిగిందని, సేకరించిన ధాన్యం త్వరగా అన్లోడ్ కావడానికి ప్రతి రేష్మిలలో ఒక రెవెన్యూ అధికారిని నియమించి త్వరగా లారీలను ఖాళీ చేయించడం జరుగుతుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ మన్నన్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## సజావుగా జరుగుతున్న టి.జీ పాలీసెట్ ప్రవేశ పరీక్ష, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్



**–పాలిసెట్ ప్రవేశ పరీక్ష కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్...**

**వేములవాడ , మే 13 (మన వార్త ప్రతినిధి నందు రావు)**

సిరిసిల్ల జిల్లాలో పాలిసెట్ ప్రవేశ పరీక్ష సజావుగా జరుగుతుందని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ తంగళ్ళపల్లి,గీతా నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న టి.జి.పాలిసెట్ – 2025 ఎంట్రెన్స్ ఎగ్జామ్ పరీక్ష కేంద్రాలను పరిశీలించారు. ఈ పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాల తరగతి గదులన్నింటిని తిరిగి పరీక్ష విధానాన్ని తనిఖీ చేశారు. పాఠశాలలో ఏర్పాటుచేసిన సీ.సీ.టీ.వి. కెమెరాలు పనితీరు వివరాలను అడిగి తెలుసుకున్నారు. పాలీసెట్ ప్రవేశ పరీక్ష సజావుగా ప్రశాంతంగా జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.తంగళ్ళపల్లి జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో నిర్మిస్తున్న అదనపు తరగతి గదులను త్వరగా పూర్తి చేయాలని ప్రిన్సిపల్ శంకర్ నారాయణ ఆదేశించినారు. అదే విధంగా పాఠశాల ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన బోరునకు మోటర్ ఏర్పాటు చేయాలని ప్రిన్సిపాల్ కోరగా పంచాయతీ సెక్రటరీకి ప్రతిపాదనలు సమర్పించాలనిసిందిగా ప్రిన్సిపల్ కు తెలిపారు. ఈ తనిఖీల్లో జిల్లా కలెక్టర్ వెంట (ప్రిన్సిపాల్) చీఫ్ సూపరింటెండెంట్లు శంకర్ నారాయణ, శారద, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

## సింగభూపాలెం చెరువుకు సీతారామ ప్రాజెక్టు ద్వారా సాగునీరు ఇవ్వాలి పోతినేని సుదర్శన్ డిమాండ్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మే 13 (మన వార్తా ప్రతినిధి )**

**మంగళవారం:** సింగభూపాలెం చెరువుకు సీతారామ ప్రాజెక్టు ద్వారా సాగునీరు అందించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు,మంగళవారం నాడు సింగభూపాలెం గ్రామ రైతులతో కాట్రాల తిరుపతిరావు అధ్యక్షతన సదస్సు నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీతారామ ప్రాజెక్టు ద్వారా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో ఉన్న చెరువులకు అనుసంధానం చేసి గోదావరి జలాలు సాగు భూములకు అందించాలని కోరారు, భూములు కోల్పోయేది భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైతాంగం,తలాపునే గోదావరి నది ప్రవహిస్తున్నా రైతులకు సాగునీరు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు, జిల్లా రైతుల కష్టాలు తీర్చే విధంగా జిల్లా మంత్రులు చర్యలు చేపట్టాలని ఆయన కోరారు, మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశం లో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను అమ్ముకుంటున్నారని,44 కార్మిక చట్టాలను మార్చి నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చారని ఆయన విమర్శించారు,దేశ రక్షణ కోసం, కార్మిక హక్కులు కాపాడుకోవడం కోసం, ఉపాధి హామీ కూలీలకు రెండు వందల రోజుల పని,600రూపాయల వేతనం ఇవ్వాలని, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర చట్టం చేయాలని డిమాండ్ చేస్తూ దేశ వ్యాప్తంగా సమ్మె జరుగుతుందని కార్మికులతో పాటు రైతులు, వ్యవసాయ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఏజెన్సీ జిల్లాకు తరతరాలుగా అన్యాయం జరుగుతోందని ఇప్పుడు కూడా సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలు రాకుండా అడ్డుకుంటే జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు,మే 20వ తేదీన దేశ వ్యాప్తంగా జరిగే గ్రామీణ హర్తాళ్, సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు, సిఐటీయూ జిల్లా నాయకులు డి.వీరన్న మాట్లాడారు, ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్, తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ,డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు లిక్కి బాలరాజు,జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి కాట్రాల తిరుపతి,లిక్కి నాగరాజు,చిమట వెంకటేష్,ఉగ్గం కోటేశ్వరావు,నల్లగొర్ల రమేష్,బడుగుల శివ,చేతుల సుందర్,తీట్ల వరయ్య,తంబళ్ళ స్వామి దాస్,కాకటి రామకృష్ణ,కాకటి ఆంద్రయ్య,కుర్రం విశ్వనాథం,పగడాల లక్ష్మణ్,పరిటాల చిన్న రామయ్య,మార్తి గోపాలరావు,చప్పిడి నరసింహారావు,రాజబోయిన సర్వయ్య,ఉగ్గం శ్రీను,పగడాల బాబు,కొండ ముచ్చలరావు, నామ జకరయ్య,తదితరులు పాల్గొన్నారు

## ఆలయ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవానికి ఉప్పల వెంకటేష్ 25000 ఆర్థిక సహాయం





**కల్వకుర్తి.మే 13 మన వార్తా ప్రతినిధి**

కల్వకుర్తి నియోజకవర్గం, కల్వకుర్తి మున్సిపల్ పట్టణానికి చెందిన భగత్ సింగ్ తండాలోని నూతన దేవాలయంలోని విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవానికి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, తెలంగాణ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ %ఉ% ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ 25,000/- రూపాయల ఆర్థిక సహకారం అందించడం జరిగింది. ఈనెల 16,17,18,19తేదీలలోజరిగేబ్రహ్మోత్సవాలకు కూడా రావలసిందిగా ఉప్పల వెంకటేష్ కి ఆహ్వానం అందించిన భగత్ సింగ్ తండా ఆలయ కమిటీ చైర్మన్ మరియు సభ్యులు. ఈ కార్యక్రమంలో ఉప్పల వెంకటేష్ అన్న సైన్యం %ఉ% తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సిద్దమోని రమేష్ గౌడ్ ,భగత్ సింగ్ తండా నాయకులు రాజు నాయక్, బాలు నాయక్, హర్యా నాయక్, దేవేందర్ నాయక్, భాస్కర్ నాయక్, బోడు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మూడు పాడి గేదెలు చోరీ..


**శంకరపట్నం:మే13(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామంలో సోమవారం రాత్రి మూడు పాడి గేదెలు చోరికి గురైనట్లు బాధిత రైతులు తెలిపారు. శంకరపట్నం మండలంలోని మొలంగూర్ గ్రామానికి చెందిన తుమ్మ రాజు,మరాఠి మొగిలి వ్యవసాయబావుల వద్ద పాకలు వేసుకుని పాడి గేదెల పెంపకం చేపడుతున్నారు. సోమవారం సాయంత్రం తుమ్మ రాజు ముర్ర జాతికి చెందిన రెండు పాడి గేదెల పాలు పితికి ఇంటికి వచ్చాడు. అర్ధరాత్రి సమయంలో తుమ్మరాజుకు చెందిన రూ.లక్ష 80 వేలు విలువ చేసే రెండు పాడి గేదెలు,అదే గ్రామానికి మరాఠి మొగిలి కి చెందిన రూ.50 వేల గేదెను దొంగలు ఎత్తుకెళ్లారని కేశవపట్నం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు బాధితులు తెలిపారు.

# ఊయల పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి..



**జమ్మికుంట, మే 13( మన వార్త ప్రతినిధి):** అప్పుడే పుట్టిన పొత్తిల్ల శిశువును వద్దనుకునేవారు నిర్లక్ష్యంగా వదిలి వేయకుండా ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఉయ్యాలలో వదిలి వెళ్లాలని వైద్యులు,అధికారులు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన శిశువుల సంరక్షణ కేంద్ర%శీ% ఊయల ( క్రెడిల్ బెబీ రిసెప్షన్ సెంటర్)ను హుజూరాబాద్ డిప్యూటీ డీ ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ చందు,జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి ,ఆసుపత్రి సుపరిండెంట్ శ్రీకాంత్ సిబ్బందితో కలిసి మంగళవారం ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ అప్పుడే పుట్టిన బిడ్డను వద్దనుకునేవారు నిర్లక్ష్యంగా రోడ్డు పక్కన చెత్తకుప్పలలో, ముళ్ల పొదల్లో పడవేయకుండా ఆస్పత్రిలో ఏర్పాటుచేసిన ఉయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనాథ శిశువులకు ప్రభుత్వం అభయమిస్తుందని,పసిపిల్లలకు భరోసా కల్పిస్తుందని చెప్పారు. శిశువులకు ఆరోగ్య సమస్య ఉన్నట్లయితే వారికి ప్రభుత్వం వైద్యం అందించి పెంచుతుందన్నారు. ఊయల వద్ద ఎలాంటి సీసీ కెమెరాలు ఉండవని, ఊయాలలో వేసిన వారి పై నిఘా, విచారణ వంటివి ఉండవని తెలిపారు. నేరుగా శిశువును అప్పగించాలనుకునేవారు9490881098 నంబర్ కు సమాచారం ఇవ్వొచ్చని, వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. పుట్టిన శిశువులను వద్దనుకుంటే బయట ముళ్ల పొదల్లో,చెత్త కుప్పలలో,మురికి కాలువలో వదిలివేయడం వల్ల బిడ్డ ప్రాణాలకు ప్రమాదం,కావున మాకు అప్పగించి బిడ్డను కాపాడండి అని సూచించారు. ఎంతోమంది పిల్లలు లేని దంపతులు దత్తత కోసం ఆశ్రైస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓడాక్టర్ చందు,సూపరిండెంట్ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి,పంజాల ప్రతాప్ గౌడ్ డిస్ట్రిక్ట్ హెల్త్ ఎడ్యుకేటర్, సుపర్వైజర్లు శాంత,రమేష్,తిరుపతి,సరళ,రమేష్, ఆరోగ్యశాఖ సిబ్బంది, ఐ సి డి ఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక ఇబ్బందులతో మహిళా ఆత్మహత్య



**శంకరపట్నం:మే13(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
శంకరపట్నం మండలం కొత్తగట్టు గ్రామానికి చెందిన తీగల రాజేశ్వరి(52) ఆర్థిక ఇబ్బందులతో వ్యవసాయ బావిలోకి దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై రవి తెలిపారు. కొత్తగట్టు గ్రామానికి చెందిన తీగల రాజేశ్వరి కొడుకు రమేష్ కోడలు రవళి మధ్య గత కొంతకాలంగా మనస్పర్ధలు ఏర్పడి వేరువేరుగా నివసిస్తున్నారు. వీరికి ఇద్దరు పిల్లలు కాగా కుటుంబ పోషణతో పాటు ఇతర అవసరాల కోసం రాజేశ్వరి అప్పులు చేసింది. అప్పులు చెల్లించే స్తోమత లేకపోవడంతో పాటు కొడుకు పరిస్థితి చూసి మనస్థాపంతో కొత్తగట్టు గ్రామ శివారులోనీ ఓ రైతుకు చెందిన వ్యవసాయ బావిలోకి దూకి ఆత్మహత్య చేసుకుంది. సోమవారం హుజురాబాద్ మండలం ఉప్పల నర్సింగాపూర్ గ్రామానికి పుట్టింటి వారి ఇంటికి వెళ్తానని కొడుకు రమేష్ తో చెప్పి ఇంట్లో నుండి బయలుదేరగా అదే రోజు గ్రామ శివారులోనీ ఓ రైతుకు చెందిన వ్యవసాయ బావిలో దూకింది. మంగళవారం రాజేశ్వరి మృతదేహం బావిలో తేలాడగా తాళ్ళ సాయంతో శవాన్ని బయటికి తీసి పోస్టుమార్టంకు తరలించినట్లు ఎస్సై రవి పేర్కొన్నారు. మృతురాలి కుమారుడు రమేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ఆలయ నిర్మాణానికి విరాళం అందజేసిన జుబేర్ పాషా



**గజ్వేల్ మే 13 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా ములుగు మండలం వాగునూర్తి గ్రామంలో మంగళవారం హనుమాన్ స్వాములకు 50,000 విరాళం అందజేసిన తెలంగాణ రాష్ట్ర యూత్ వింగ్ నాయకుడు, ఏ జెడ్ ఫౌండేషన్ చైర్మన్ జుబేర్ పాష అనంతరం వారు మాట్లాడుతూ బాగునీతి గ్రామంలో నూతన ఆలయ నిర్మాణానికి నా వంతు విరాళం అందజేయడం జరిగిందని, దేవదేవుళ్ళ అనుగ్రహంతో అందరూ బాగుండాలని ఆకాంక్షించారు, అనంతరం వాగునూతి గ్రామ హనుమాన్ స్వాములు మాట్లాడుతూ, గ్రామంలో ఆలయ నిర్మాణానికి అడగగానే 50వేల రూపాయల విరాళం అందజేసిన జుబేర్ పాషా కు ధన్యవాదాలు తెలిపి ఆ దేవదేవుళ్ళ అనుగ్రహంతో వారు వారి కుటుంబ సభ్యులు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని హనుమాన్ స్వామి వేడుకున్నామని అన్నారు

# జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటి మరియు విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ గా మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు లి



**కల్వకుర్తి. మే 13 మన వార్తా ప్రతినిధి**
కల్వకుర్తి మండలం జిల్లెల్ల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములకను ప్రభుత్వం నాగర్ కర్నూల్ జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి మరియు విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ గా నియమించారు. ఈ సందర్భంగా జిల్లెల్ల రాములు ప్రభుత్వం తన పై నమ్మకం ఉంచి తననియమాకానికి సహకరించిన కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి కి హైదరాబాదులో వారి స్వగృహంలో కలిసి పుష్పగుచ్చం అందించి కృతజ్ఞత తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన పై నమ్మకంతో నాకు ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించి ఎస్సీ ఎస్టీలకు తగు న్యాయం చేస్తానని జిల్లెల్ల రాములు అన్నారు. ఈ కార్యక్రమంలో పొల్యూషన్ బోర్డు మాజీ సభ్యులు బాలాజీ సింగ్,కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, వెల్దండ మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, మాజీ కౌన్సిలర్స్ గోరటి శ్రీను,చిన్న రాం రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, షానవాజ్, మాజీ సర్పంచ్ లు దామోదర్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, రమేష్ నాయక్, హరిశ్వర్ రెడ్డి, రవిగౌడ్, కురమిద్ద రవి, భాస్కర్,చంద్ర కాంత్, వెంకటేష్, సురేష్, పరుశరామ్ తదితరులు పాల్గొన్నారు.

# వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, కోశాధికారికి సన్మానం..



**జమ్మికుంట/ హుజూరాబాద్, మే 13( మన వార్త ప్రతినిధి):** హుజురాబాద్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గా కొమరవెల్లి హరిప్రసాద్ , ఉపాధ్యక్షుడిగా మండల యాదగిరి,కోశాధికారిగా చింతకుంట్ల శ్రీనివాస్ రెడ్డి ఎన్నికైన సందర్భంగా అంబేద్కర్ చౌరస్తా వద్ద దాట్ల ప్రభాకర్ ఆధ్వర్యంలో సన్మానం చేశారు. కార్యక్రమంలో వివిధ ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ వాకర్స్ గ్రౌండ్ అభివృద్ధికి నూతన కార్యవర్గం చిత్తశుద్ధి తో కృషి చేయాలని అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బిసి సిటిజెన్ ఫోరం ప్రెసిడెంట్ చందుపట్ల జనార్ధన్, కార్యదర్శి సందేల వెంకన్న, మాజీ వాకర్స్ అధ్యక్షుడు వేముల గోవర్ధన్ , వేల్పుల రత్నం,ఆకుల సదానందం,డాక్టర్ తడికమళ్ళ శేఖర్,అబ్దుల్ మతిన్,కొనిపాక సమ్మన్న పంజాల రవీందర్ గౌడ్, గాజర్ల బుచ్చి రాజం, కడారి ఆదాం,బత్తుల రాజు లింగం , రొంటాల సుమన్,గోస్కుల మధుకర్, సిరికొండ సమ్మయ్య, వేల్పుల ప్రభాకర్, గూళ్ళ విష్ణు, గొట్టే కుమార్,మిల్కూరి రామచంద్రం, పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు...





**–జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్.. అడిషనల్ డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ లక్ష్మీనారాయణ...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మే / 13 / మన వార్త జిల్లా ప్రతినిధి**
వానకాలం 2025-26 కు వ్యవసాయ సీజన్ ప్రారంభం అవుతున్న సందర్భముగా నకిలి విత్తనాలను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని యాదాద్రి భువనగిరి జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ , అడిషనల్ డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ లక్ష్మీనారాయణ హెచ్చరించారు. మంగళవారం రోజు కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో నకిలీ విత్తనాలు అరికట్టడంలో వ్యవసాయ , పోలీస్ శాఖ అధికారులు సంయుక్తంగా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నకిలి విత్తనాలను అరికట్టడానికి తీసుకోవలసిన చర్యలపై చర్చించారు. వ్యవసాయ , పోలీస్ శాఖ అధికారులతో ప్రత్యేక స్క్వాడ్స్ ఏర్పాటు చేశారు. ఈ స్పెషల్ స్క్వాడ్స్ బృందాలు నకిలి విత్తనాలు అమ్మే వారిపై నిఘా పెట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటారన్నారు. వ్యవసాయ అధికారి గోపాల్ మట్లాడుతూ విత్తనాల లైసెన్స్ కలిగిన విత్తన డీలర్ నుండి మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని , కొనుగోలు చేసిన విత్తనాలకు తప్పనిసరిగా రసీదు పొందాలని , పంట కాలం ముగిసేవరికి రసీదును జాగ్రత్త పరచాలన్నారు. విత్తన నాణ్యత లోపం వలన జరిగే పంట నష్టమును నిర్ధారించి, పంట నష్ట పరిహారం ఇప్పించడానికి విత్తన కొనుగోలు రసీదు తప్పనిసరి అని గుర్తుంచుకోవాలన్నారు. కొనుగోలు చేయధలిచిన ప్రతి పత్తి విత్తన ప్యాకెట్ పై ప్యాకింగ్ తేదీని సరిచూసుకోవాలని తెలియజేసారు. అడిషనల్ డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ లక్ష్మీనారాయణ మట్లాడుతూ ఎం ఆర్ పి రేటు కన్న ఎక్కువ ఇచ్చి విత్తనాలు కొనగోలు చేయరాదన్నారు. ఎవరైన ఎం ఆర్ పి రేటు కన్నా ఎక్కువ అమ్మ జూపిన వెంటనే మీ మండల వ్యవసాయ అధికారికి తెలియచేయాలన్నారు. సమీపంలో లైసెన్స్ కలిగిన విత్తన డీలర్ నుంచి కాకుండా ఇతరుల ధగర నుండి విత్తనాలు కొనరాదని, ప్రధానంగా విడి విత్తనాలు అమ్మే వారి దగ్గర , రాత్రి సమయంలో అమ్మే వారి దగ్గర , ఎం ఆర్ పి రేటు కంటే తక్కువగా అమ్మే వారి దగ్గర, అనుమానాస్పదంగా వ్యవహారించే వారి దగ్గర అసలు కొనరాదన్నారు. ఎవరైన నకిలి విత్తనాలు అమ్మ టానికి ప్రయత్నం చేస్తే వెంటనే మీ మండల వ్యవసాయ అధికారికి కాని పోలీస్ అధికారులకు గానీ గోప్యంగా తెలియచేయాలన్నారు. మండల వ్యవసాయ అధికారి , ప్రత్యేక స్క్వాడ్స్ వచ్చి నకిలి విత్తనాలను స్వాధీనం చేసుకొని వారిపై క్రిమినల్ కేసులు పెట్టి ఛట్టరీత్యా చర్యలు తీసుకుంటారని తేలియజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు , పోలీస్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# పుట్టిన రోజున పాఠశాల అభివృద్ధికి ఆర్థిక సహాయం




**జహీరాబాద్, మే 13 (మన వార్తా):** పుట్టిన రోజును పురస్కరించుకొని పాఠశాల అభివృద్ధికి ఆర్థిక సహాయం చేసి పలువురి మన్ననలు పొందారు రోహిత్. గూనెల్లి ఫౌండేషన్ ప్రతినిధి రోహిత్ తన పుట్టిన రోజున జహీరాబాద్ పురపాలక సంఘం పరిది రంజోల్ ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి తనవంతుగా ఆర్థిక సహాయాన్ని అందించారు. రంజోల్ గ్రామ ప్రభుత్వ పాఠశాల అభివృద్ధిలో భాగంగా పాఠశాలకు గేటును ఏర్పాటు చేయించేందుకు 20 వేల చెక్కును పాఠశాల సిబ్బందికి అందించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ విభాగం జిల్లా సిబ్బంది పాల్గొన్నారు.

# వేములవాడ, జూన్ 15 న రాజన్న ఆలయం మూసివేయట్లేదు..



**–రాజన్న ఆలయంపై వస్తున్న వదంతులను నమ్మొద్దు, భీమేశ్వరాలయంలో దర్శనాలతో పాటు అన్ని మొక్కుబడులు తీర్చుకునే విధంగా వెసులుబాటు కల్పిస్తాం...**

**–అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాకే మూసివేత పై తేదీ ఖరారు చేస్తాం**

**మీడియా సమావేశంలో ఆలయ ఈవో వినోద్ రెడ్డి...**

**వేములవాడ , మే 13 (మన వార్త ప్రతినిధి జాల సురేష్ రెడ్డి)**
పేదల కొంగుబంగారంగా విరాజిల్లుతున్న వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయం మూసివేత పై వస్తున్న వార్తలు అవాస్తవం అని ఈవో వినోద్ రెడ్డి మీడియా సమావేశంలో మంగళవారం క్లారిటీ ఇచ్చారు. వచ్చేనెల జూన్ 15న ఆలయం మూసి వేస్తున్నట్లు వస్తున్న వార్తల్లో నిజం లేదని, ఎవరు కూడా నమ్మవద్దని, అది కేవలం అంచనా వేసిన తేదీ మాత్రమే ఖచ్చితమైన తేదీని ఖరారు చేయలేదని వారు స్పష్టం చేశారు. రాజన్న ఆలయ పునర్నిర్మాణ పనులు చేపడితే ముందుగా వచ్చేటటువంటి భక్తులకు భీమేశ్వర ఆలయంలో సకల సౌకర్యాలు ఏర్పాటు చేసిన తర్వాతే అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని వివరించారు. శృంగేరి పీఠాధిపతి అనుమతులు, దేవాదాయ ధర్మదాయ శాఖ సలహాలు సూచనలు, రాష్ట్ర ప్రభుత్వ తోడ్పాటు, స్థానిక ఎమ్మెల్యే కృషితో ఆలయాన్ని సర్వంగ సుందరంగా తీర్చిదిద్దబోతున్నట్లు దీనికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఆలయ నిర్మాణ పనులు ఎప్పుడు చేపడతామన్నది మరికొద్ది రోజుల్లోనే మీడియా ముందు స్పష్టత ఇస్తామని ఆయన వ్యాఖ్యానించారు.

# కేశవపట్నం పీహెచ్ సీ లో పెరుగుతున్న సుఖప్రసవాలు



**శంకరపట్నం:మే13(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** శంకరపట్నం మండలంలోని కేశవపట్నం పిహెచ్సి లో సుఖ ప్రసవాల సంఖ్య పెరుగుతుందని మండల వైద్యాధికారి గొట్టే శ్రావణ్ తెలిపారు.మండలంలోని కాచాపూర్ గ్రామానికి చెందిన మాతంగి సునీత మంగళవారం తెల్లవారుజామున కేశవపట్నం పిహెచ్సిలో ఆడబిడ్డకు జన్మనిచ్చిందని తెలిపారు.తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారని పేర్కొన్నారు.డెలివరీలో ఆయన వెంట హెల్త్ సూపర్వైజర్ అనిల్,ఏఎన్ఎం శ్రీవాణి,స్వర్ణ,ఆశ కార్యకర్త స్వరూప ఉన్నారు.


# పీసీసీఅధ్యక్షులు కుల రాజకీయాలు చేయడం సిగ్గుచేటు



**-మాజీ జడ్పిటిసి డాక్టర్. శ్రీరామ్ శ్యామ్...**

**జమ్మికుంట, మే 13( మన వార్త ప్రతినిధి):** తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గాంధీభవన్ లో ఈటల రాజేందర్ గురించి మాట్లాడుతూ ఈటల రాజేందర్ రెడ్డి కులానికి చెందిన వాడివా లేదా ముదిరాజువ అని మాట్లాడడం సిగ్గుమాలిన చర్యగా భావిస్తూన్నామని జమ్మికుంట మాజీ జడ్పిటిసి డాక్టర్. శ్రీరామ్ శ్యామ్ ఒక ప్రకటన లో అన్నారు. ప్రజా సమస్యల పైన మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ మాట్లాడితే, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఒక బీసీ అయి ఉండికూడా ముదిరాజ్ బిడ్డ అయిన ఈటల రాజేందర్ గురించి మాట్లాడడం సిగ్గుమాలిన చర్యగా పేర్కొన్నారు. కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి పరుష పదజాలంతో ఈటల రాజేందర్ ని విమర్శించినప్పుడు పిసిసి అధ్యక్షులు జగ్గారెడ్డిని మందలించడం మానేసి ప్రజా ప్రజా నాయకుడు ఈటల రాజేందర్ కులం పై విమర్శ చేయడం విడ్డూరం అని అన్నారు.తెలంగాణ సభ్య సమాజం తలదించుకునే విధంగా కాంగ్రెస్ పార్టీ విధానాలను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ప్రజా పాలనను పక్కనపెట్టి కులాలతో రాజకీయ%శీ% చేయడం కాంగ్రెస్ పార్టీకి ఆనవాయితీగా మారిందని ఎద్దేవా చేశారు. సమైక్యవాది అయిన జగ్గారెడ్డి తెలంగాణ ఉద్యమ నాయకుల పైన ఆనాడు దాడులు చేయించడమే కాకుండా సమైక్యరాగం పాడిన తెలంగాణ ద్రోహి అని గుర్తు చేశారు. ప్రజా పక్షపాతి నాయకుడైన ఈటెల రాజేందర్ పైన కాంగ్రెస్ పార్టీ నాయకులు విమర్శలు చేయడం దొంగే దొంగ అన్నట్టుగా ఉ ందని ఎద్దేవా చేశారు. బీసీ, ముదిరాజ్ కులానికి చెందిన ఈటెల రాజేందర్ కులం గురించి మాట్లాడడం పిసిసి అధ్యక్షులకు తగదని అన్నారు. తెలంగాణ ఉద్యమ నాయకుడు ఈటల రాజేందర్ తెలంగాణ కోసం ఆనాడు కొట్లాడితేనే ఈనాడు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాడని, పిసిసి ప్రెసిడెంట్ గా మహేష్ కుమార్ అయ్యాడని గుర్తు చేశారు. ఈటెల రాజేందర్ ప్రజా సమస్యల పైన మాట్లాడితే కాంగ్రెస్ నాయకులు కులం గురించి మాట్లాడడం తెలంగాణలోని బహుజన జాతిని అవమానపరిచినట్టుగా మాట్లాడడం తగదని హెచ్చరించారు. రాబోయే రోజులలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తప్పక గుణపాఠం చెప్తారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అన్నారు.

# కన్నాపూర్ లో హనుమాన్ చాలీసా పారాయణం



**శంకరపట్నం:మే13(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** శంకరపట్నం మండలం కన్నాపూర్,ధర్మారం గ్రామాలలోని శ్రీ వాలి సుగ్రీవ ఆంజనేయస్వామి దేవాలయంలో మంగళవారం సాయంత్రం హనుమాన్ భక్తుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా హనుమాన్ చాలీసా పారాయణం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కన్నాపూర్, ధర్మారం భజన బృందాల సభ్యులు హనుమాన్ భక్తులు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# విశ్వసుందరీమణుల రామప్ప సందర్శనకు సర్వం సిద్ధం



**-పర్యాటకులు,ప్రజలు సహకరించాలి ములుగు జిల్లా కలెక్టర్ టీ.ఎస్.దివాకర...**

**ములుగు మే 13 మనవార్త**

72వ మిస్ వరల్డ్ -2025 పోటీల్లో పాల్గొనేందుకు ప్రపంచం నలుమూలల నుండి హైదరాబాద్ వచ్చిన సుందరిమణులు ఈనెల 14న సాయంత్రం 4 గంటల 30 నిముషాలకు ములుగు జిల్లా రామప్ప చారిత్రాత్మక ఆలయాన్ని సందర్శించనున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ములుగు జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర తెలిపారు.ఈ నెల 14న దాదాపు 35 మంది సుందరిమణులు హైదరాబాద్ నుండి బయలుదేరి ములుగులోని హరిత హెూటల్కు చేరుకుంటారని అక్కడి నుండి సాంప్రదాయ వస్త్రాల్లో రామప్ప దేవాలయాన్ని సందర్శిస్తారని తెలిపారు.అనంతరం దేవాలయ ప్రాంగణంలోని సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షిస్తారని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో చారిత్రాత్మక రామప్ప సంస్కృతిని వివరించే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు వివిధ ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. తెలంగాణ జరూర్ ఆనా.. పేరుతో నిర్వహిస్తున్న ఈ సందర్శనలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు చేశామని అన్నారు.ఎటువంటి ఘటనలు జరగకుండా భారీ పోలీస్ బందోబస్తు ఉంటుందని అన్నారు.అధికారులంతా సమన్వయంతో వారికి కేటాయించిన పనులను పూర్తి చేశారని అన్నారు.సుందరీమణుల పర్యటన నేపథ్యంలో ఈ నెల 14న రామప్ప ఆలయానికి సందర్శకుల అనుమతి లేదని అన్నారు.భక్తులు ప్రజలు సహకరించాలని కోరారు. భద్రత దృష్ట్యా రామప్ప నుండి ఐదు కిలోమీటర్ల వరకు డ్రోన్ కెమెరాలు ఎగురవేయడం పూర్తిగా నిషేధించామని అన్నారు.కార్యక్రమం విజయవంతానికి ప్రతీ ఒక్కరూ సహకరించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేసారు.

# సింగభూపాలెం చెరువుకు సీతారామ ప్రాజెక్టు ద్వారా సాగునీరు ఇవ్వాలి పోతినేని సుదర్శన్ డిమాండ్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మే 13 (మన వార్తా ప్రతినిధి ) మంగళవారం:** సింగభూపాలెం చెరువుకు సీతారామ ప్రాజెక్టు ద్వారా సాగునీరు అందించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు,మంగళవారం నాడు సింగభూపాలెం గ్రామ రైతులతో కాత్రాల తిరుపతిరావు అధ్యక్షతన సదస్సు నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీతారామ ప్రాజెక్టు ద్వారా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో ఉన్న చెరువులకు అనుసంధానం చేసి గోదావరి జలాలు సాగు భూములకు అందించాలని కోరారు, భూములు కోల్పోయేది భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైతాంగం,తలాపునే గోదావరి నది ప్రవహిస్తున్నా రైతులకు సాగునీరు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు, జిల్లా రైతుల కష్టాలు తీర్చే విధంగా జిల్లా మంత్రులు చర్యలు చేపట్టాలని ఆయన కోరారు, మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశం లో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను అమ్ముకుంటున్నారని,44 కార్మిక చట్టాలను మార్చి నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చారని ఆయన విమర్శించారు,దేశ రక్షణ కోసం, కార్మిక హక్కులు కాపాడుకోవడం కోసం, ఉపాధి హామీ కూలీలకు రెండు వందల రోజుల పని,600రూపాయల వేతనం ఇవ్వాలని, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర చట్టం చేయాలని డిమాండ్ చేస్తూ దేశ వ్యాప్తంగా సమ్మె జరుగుతుందని కార్మికులతో పాటు రైతులు, వ్యవసాయ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఏజెన్సీ జిల్లాకు తరతరాలుగా అన్యాయం జరుగుతోందని ఇప్పుడు కూడా సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలు రాకుండా అడ్డుకుంటే జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు,మే 20వ తేదీన దేశ వ్యాప్తంగా జరిగే గ్రామీణ హర్తాళ్, సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు, సిఐటీయూ జిల్లా నాయకులు డి.వీరన్న మాట్లాడారు, ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్, తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ,డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు లిక్కి బాలరాజు,జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి కాత్రాల తిరుపతి,లిక్కి నాగరాజు,చిమట వెంకటేష్,ఉగ్గం కోటేశ్వరావు,నల్లగొర్ల రమేష్,బడుగుల శివ,చేతుల సుందర్,తీట్ల వరయ్య,తంబళ్ళ స్వామి దాస్,కాకటి రామకృష్ణ,కాకటి ఆంద్రయ్య,కుర్రం విశ్వనాథం,పగడాల లక్ష్మణ్,పరిటాల చిన్న రామయ్య,మార్తి గోపాలరావు,చప్పిడి నరసింహారావు,రాజబోయిన సర్వయ్య,ఉగ్గం శ్రీను,పగడాల బాబు,కొండ ముచ్చలరావు, నామ జకరయ్య,తదితరులు పాల్గొన్నారు

# అంగరంగ వైభవంగా స్వర్ణగిరీశుడి నిత్య కళ్యాణ మహోత్సవం



**యాదాద్రి భువనగిరి జిల్లా ఎప్రిల్ / 13 / మన వార్త జిల్లా ప్రతినిధి**

కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది. అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది.మంగళవారం రోజు 5 గంటల 45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేద మంత్రోచ్చారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు. ఉదయం 6 గంటలకు అలంకార ప్రియుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి అర్చక స్వాములు మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య సుగంధ భరితమైన పుష్ప మాలలతో తోమాల సేవను నయన మనోహరంగా నిర్వహించారు.ఉదయం 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. స్వర్ణగిరి క్షేత్రంలో లోక కళ్యాణం కోసం అర్చక స్వాములు శ్రీ సుదర్శన నారసింహ హవనంను నిర్వహించారు.ఉదయం 10:30 లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి నవరత్నఖచిత స్వర్ణాభరణాలతో , పరిమళ భరిత పుష్ప మాలలతో అలంకరించి శ్రీ స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు దివ్యకరములచే అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీవారి కల్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా తిలకించారు.అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా నేడు సుమారు 3400 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30 కు జగదేక సార్వభౌముడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య భక్తి గీతాలాపనలతో శ్రీ స్వామివారి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదిప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు.అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారిని అర్చించి మహా మంగళహారతులను సమర్పించారు. భక్తులు నయనానందకరంగా శ్రీవారిని దర్శించుకున్నారు. ఈరోజు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు దర్శించుకున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురలీకృష్ణ గోపికృష్ణలు తెలిపారు.

# దళిత బంధు రెండవ విడత నిధులు విడుదల చేయాలని కలెక్టర్ కు వినతి



**జమ్మికుంట,మే 13( మన వార్త ప్రతినిధి):** హుజురాబాద్ నియోజకవర్గానికి చెందిన దళిత బంధు పథకంలో ఇంకా మంజూరు కాకుండా మిగిలిపోయిన సుమారు 5,000 లబ్ధిదారులకు తక్షణమే రెండవ విడత నిధులు విడుదల చేయాలని కోరుతూ హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి కరీంనగర్ జిల్లా కలెక్టర్ ను సోమవారం కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచిన దళిత బంధు పథకాన్ని దళితులు ధనవంతులు కావాలని పైలెట్ ప్రాజెక్టుగా ప్రారంభించిన తెలంగాణ తొలి సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు అని అన్నారు.హుజురాబాద్ నియోజకవర్గానికి ఈ పథకం కింద 18,000 లబ్ధిదారులకు రూ.10 లక్షల చొప్పున మంజూరు చేసిన నిధులు ఒక దిశగా మార్గదర్శకంగా నిలిచాయి. ఇప్పటివరకు 13,000 మందికి నిధులు విడుదలై, వారు తమ యూనిట్లను విజయవంతంగా అమలు చేసుకున్నారు. అయితే మిగిలిన సుమారు 5,000 మంది లబ్ధిదారులు ఇప్పటికీ ఎదురుచూస్తున్నారు. వారి ఖాతాల్లో పైసలు జమ అయినప్పటికీ వాటిని ఫ్రీజ్ చేసి ఉంచడమే వారి కుటుంబాల ఆర్థిక స్థితిని దెబ్బతీసిందన్నారు.ఈ నిధుల విడుదలకు ప్రభుత్వం ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేసినా, ఇప్పటికీ ఒక్క లబ్ధిదారుడికీ నిధులు విడుదల కాలేదన్నారు. ప్రభుత్వంపై అదనపు భారం లేకుండా ఇప్పటికే జమ అయిన ఈ నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, ఇల్లందకుంట మాజీ ఎంపీపీ పావని వెంకటేశ్, మొలుగు దిలీప్, నాగి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటిని కలిసిన ప్రణవ్..



**జమ్మికుంట, మే 13( మన వార్త ప్రతినిధి):** ఇందిరమ్మ ఇళ్ల విషయంలో హుజురాబాద్ నియోజకవర్గానికి అధిక ప్రాధాన్యత కల్పించాలని,ప్రస్తుతం ఇచ్చిన ఇళ్ళతో పాటు రెండవ విడుత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ విషయంలో ఎక్కువ కేటాయించాలని రాష్ట్ర రెవెన్యూ,సమాచార,గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కోరారు హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్.మంగళవారం మంత్రి కార్యాలయంలో ఆయన్ని కలిసిన అనంతరం ఇందిరమ్మ ఇళ్లకు సంభందించి విషయాలపై చర్చించారు.ఇళ్ల ఎంపిక విషయంలో పారదర్శకత పాటించామని,అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ఇంటి నిర్మాణానికి కృషి చేస్తామని తెలిపారు.పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ ఒక్క లబ్ధిదరునికి కూడా ఇల్లు ఇవ్వలేదని,డబుల్ బెడ్ రూమ్ పేరుతో ఒక్క ఇళ్లు ఇవ్వకుండా ప్రజలను ఇబ్బంది పెట్టారని,ప్రజలకు మంచి చేయాలని ఇందిరమ్మ ఇళ్లు ఇస్తుంటే రాజాకీయ ఉనికి కోసం ఆటంకాలు సృష్టించాలని ప్రజలని తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు.దీనిపై ప్రజలెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని విడతల వారీగా ఇళ్ల ఎంపిక జరుగుతుందని,దళితులకు ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ముందు ఉంటామని,ఇళ్ల నిర్మాణ విషయంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని,ఎవరైనా డబ్బులు ఇవ్వమని అడిగితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## పోలీసుల నిఘా నీడలో ప్రపంచ సుందరీమణుల పర్యటన




**-వరంగల్ సీపీ సన్‌ప్రీత్ సింగ్..**

**వరంగల్ మే13(మనవార్త ప్రతినిధి):**పోలీసుల భారీ భద్రతల నడుమ ప్రపంచ సుందరీమణుల రేపటి పర్యటన కొనసాగుతుందని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. తెలంగాణ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మిస్ వర్డల్ పోటీలకు సంబంధించి హెరిటేజ్ పర్యటనలో భాగంగా రేపు హన్మకొండ, వరంగల్ నగరాల్లో పర్యటిస్తున్న ప్రపంచ సుందరీమణుల భద్రత ఏర్పాట్లపై వరంగల్ పోలీస్ కమిషనర్ మంగళవారం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో సంబంధిత పోలీస్ అధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో వేయిస్తంభాల దేవాలయం, ఖిలా వరంగల్, హరిత కాకతీయ ప్రాంతాల్లో సుందరీమణుల భద్రత కోసం తీసుకుంటున్న భద్రత చర్యలపై పోలీస్ కమిషనర్ సెక్టార్ వారిగా ఇంచార్జ్ పోలీస్ అధికారులను అడిగి తెలుసుకోవడంతో పాటు, సుందరీమణులు బస్సులో ప్రయాణించే రోడ్డు మార్గంలో ఎలాంటి సమస్యలు రాకుండా తీసుకుంటున్న భద్రత ఏర్పాట్లపై పోలీస్ కమిషనర్ అధికారులతో సమీక్షా జరిపారు. ముఖ్యంగా సుందరీమణుల పర్యటనను పర్యవేక్షించడం కోసం వరంగల్, హనుమకొండ ప్రాంతాల్లో ప్రస్తుతం వున్న సిసి కెమెరాలతో పాటు అదనంగా మరిన్ని సిసి కెమెరాలను ఏర్పాటు చేయాల్సిందిగా పోలీస్ కమిషనర్ అధికారులను అదేశించారు. ప్రపంచ సుందరీమణుల పర్యటన సందర్భంగా వారి భద్రత కోసం వరంగల్ పోలీస్ కమిషనరేట్ వేయి మందికి పైగా పోలీసులు ఇందుకు వినియోగించడం జరుగుతోందని. ఇందులో ముగ్గురు డిసిపిలు, ఒక అదనపు డిసిపిలు, 11ఏసిపిలు, 32మంది ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు 81ఏఎస్ఐ/ హెడ్‌కానిస్టేబుళ్ళు 155 కానిస్టేబుళ్ళు 325,మహిళా పోలీస్ సిబ్బంది 106, హెూంగార్డ్స్ 210తో పాటు డిస్ట్రిక్ట్ గార్డ్స్, బాంబ్ డిస్పోజబుల్, డాగ్ స్క్వాడ్ విభాగాలకు చెందిన పోలీసులను వినియోగించడం జరుగుతోందని. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ మన దేశంతో పాటు, తెలంగాణ కీర్తి ప్రతిష్టలు తీసుకవచ్చే రీతిలో అంతర్జాతీయ స్థాయి కార్యక్రమాన్ని నిర్వహిస్తుండంతో ప్రతి పోలీస్ అధికారి అప్రమత్తంగా విధులు నిర్వహించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు.

## సైబర్ నేరాలపై అవగాహన కల్పించిన షీటీమ్




**జహీరాబాద్, వే 13 (మన వార్తా):** సంగారెడ్డి జిల్లా ఎస్పీ ఆదేశానుసారం, జహీరాబాద్ డిఎస్పీ రామ్మోహన్ రెడ్డి, పట్టణ సిఐ శివలింగం సూచనల మేరకు జహీరాబాద్ డివిజన్ షీ టీమ్ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై జహీరాబాద్ పట్టణం బాగారెడ్డి పల్లి లో అవగాహన కల్పించారు. హెడ్ కానిస్టేబుల్ నజీరోద్దిన్, కానిస్టేబుల్ గౌతమి కాలని ప్రజలకు సైబర్ నేరాల నుండి రక్షించుకోవడానికి పలు సూచనలు చేశారు. ఫోన్ ఆన్ లైన్ ద్వారా ఎన్నో మోసాలు జరుగుతున్నాయని, గల్లీ లలో మహిళల పట్ల వెకిలి చేష్టలు, ఫోన్ బెట్టింగులు, ఆన్ లైన్ లోన్ మోసాల ద్వారా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మహిళలను, ప్రేమ పేరుతో కానీ, ఇతరత్రా ఆశలు చూపి మోసం చేసే అవకాశం ఉన్నందున జాగ్రత్తగా ఉండాలని, షీటీమ్ మహిళల రక్షణకు ఏ సమయంలో నైనా అందుబాటులో ఉంటుందని అన్నారు. ఏదైనా విషయంలో అనుమానం వస్తే డైల్ 100 నంబరు కు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. ప్రజల రక్షణకే పోలీసులు ఉన్నారని, మహిళలు ఆత్మ స్థైర్యంతో ధైర్యంగా మోసాలను తిప్పికొట్టాలని అన్నారు. తెలియని ఫోన్ నంబర్ నుండి మెసేజ్ లు వస్తే, స్పందించకూడదని హెచ్చరించారు. అవగాహన లేని ఫోన్ యాప్ లను తెరువకూడదన్నారు. పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానం తో ఆన్ లైన్ మోసాలు పెరిగి పోయాయని, సైబర్ నేరాలపై ఎప్పటికప్పుడు అవగాహన పెంచుకోవాలని అన్నారు. అపరిచిత వ్యక్తులకు ఓటిపి చెప్పరాదని, బ్యాంకు ఖాతా, ఫోన్ పే, గూగుల్ పే ల అప్ డేట్ చేసుకోవాలని వచ్చే మెసేజ్ లకు స్పందించరాదని అన్నారు.

## కాప్రా సర్కిల్ చర్లపల్లి లో భారీ అక్రమ నిర్మాణం



**-అనుమతులు లేని అదనపు అంతస్తుల అక్రమ నిర్మాణం..**
**-మామూళ్ల మత్తులో టౌన్ ప్లానింగ్ అధికారులు..**

**తెలంగాణ స్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, మే 13, మనవార్త.**

కాప్రా సర్కిల్ లోని చర్లపల్లిలో అధికారుల అండతో అక్రమ నిర్మాణం యాదేచ్ఛగా కొనసాగిస్తున్నారు. అనుమతులు జి ప్లస్ టు ఉండగా అధికారుల అండ మెండుగా ఉండడంతో సదరు అక్రమ నిర్మాణదారుడు యదేచ్ఛగా నిబంధనలకు విరుద్ధంగా అనుమతులకు మించి అంతస్తులు అక్రమంగా నిర్మిస్తున్నాడు. ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తెచ్చినా హైకోర్టు నుంచి అధికారులకు ఎన్నిసార్లు మొట్టికాయలు వేసిన ఆగని అక్రమ నిర్మాణాలు. బాధ్యత కలిగిన అధికారులు తమకేమీ పట్టనట్టుగా అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవడానికి వెనుకడుగు వేస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. టౌన్ ప్లానింగ్ అధికారుల వద్ద అన్ని ఆధారాలు ఉన్నప్పటికీ వారు ఈ అక్రమ నిర్మాణం పై చర్యలు ఎందుకు తీసుకోలేకపోతున్నారని ప్రజలు మండిపడుతున్నారు. మామూళ్ల మత్తుకు అలవాటు పడిన టౌన్ ప్లానింగ్ అధికారులకు ఈ అక్రమ నిర్మాణం వద్ద నుండి పెద్ద మొత్తంలో ముడుపులు అందాయని అందుకే వారు మౌనం వహిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. అధికారుల అండ నాకు ఉన్నంతకాలం నాకేం ఇబ్బంది లేదన్నట్టుగా పలువురికి చెబుతున్న నిర్మాణదారుడు. టౌన్ ప్లానింగ్ అధికారులు బాధ్యతగా ఉన్నట్టయితే ఇలాంటి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకుని ప్రభుత్వానికి ఆదాయం సమకూరేలా చేయాలే తప్ప ఇలా అక్రమ సంపాదనకు పాల్పడడం హేయమైన చర్య అని ప్రజలు ఛీ కొడుతున్నారు. ప్రజలు కట్టిన పన్నులను లక్షల్లో వేతనాలుగా తీసుకుంటూ ప్రభుత్వం కోసం ప్రజల కోసం పనిచేయాలే తప్ప వ్యక్తిగత ఆదాయం కోసం పనిచేయడం ఎంతవరకు సబబు అని ప్రజలు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా టౌన్ ప్లానింగ్ అధికారులు నిజంగా బాధ్యత కలిగిన అధికారులే అయితే తమపై ఉన్న మచ్చను తొలగించుకొని వెంటనే ఈ అక్రమ నిర్మాణం పై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ఆదాయానికి గండి పడకుండా కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

## మహిళా డెయిరీ ఏర్పాటుతో మహిళల ఆర్థికాభివృద్ధి



**-పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి...**

**హనుమకొండ మే13(మనవార్త ప్రతినిధి):** పరకాల నియోజకవర్గంలోని దామెరలో మహిళలు ఆర్థికాభివృద్ధిని సాధించేందుకు మహిళా డెయిరీని ఏర్పాటు చేస్తున్నట్లు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ మహిళా సొసైటీలో పరకాల నియోజకవర్గం లోని మహిళా రైతులకు శిక్షణ కార్యక్రమానికి హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు పి. ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముల్కనూర్ సొసైటీ ద్వారా పాడి రంగంలో మహిళలు ఏ విధంగా పురోభివృద్ధి సాధిస్తున్నారనే వివరాలను నిర్వాహకులను ఎమ్మెల్యే, కలెక్టర్లు అడిగి తెలుసుకున్నారు. మహిళా రైతులకు అందిస్తున్న శిక్షణ కార్యక్రమాలను గురించి సొసైటీ నిర్వాహకులు ఎమ్మెల్యే, కలెక్టర్లకు వివరించారు. అనంతరం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ మహిళా డెయిరీ గురించి తెలుపుతూ 6 మండలాలలోని మహిళా రైతులతో డెయిరీని ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఇందుకు గాను 53 కోఆపరేటివ్ సంఘాలను రిజిస్ట్రేషన్ చేయించినట్లు పేర్కొన్నారు. ఏర్పాటు చేయనున్న డెయిరీని నిర్వహించే విధంగా పాల డెయిరీని గత కొన్నేళ్లుగా స్ఫూర్తిదాయకంగా, విజయవంతంగా నిర్వహిస్తున్న ముల్కనూరు డెయిరీ ద్వారా శిక్షణ ఇస్తునట్లు పేర్కొన్నారు. త్వరలో దామెర మండలం లో డెయిరీ ఏర్పాటు చేస్తునట్టు తెలిపారు. మహిళా రైతుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న పాల డెయిరీ ద్వారా కల్తీ లేని స్వచ్ఛమైన పాలు సరఫరా చేయడం, మహిళలని వ్యాపారరంగం లో ముందుకు తీసుకెళ్ళాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నట్లు చెప్పారు. డెయిరీ ఏర్పాటు ద్వారా మహిళల ఉపాధి కల్పనకు సాధ్యమవుతుందని తెలిపారు. 6 మండలాలలో పాడిపశువుల సర్వే, పాల దిగుబడుల సర్వే పూర్తయి నట్టు తెలిపారు. ఈ సందర్భంగా హనుమకొండ వరంగల్ జిల్లాల గ్రామీణ అభివృద్ధి అధికారులు మేన శ్రీను,కౌసల్య దేవి, ఇతర అధికారులు, మహిళా రైతులు పాల్గొన్నారు.

## శ్రీరామ హనుమాన్ శోభయాత్ర ను విజయవంతం చేయండి



**జమ్మికుంట, మే 13( మన వార్త ప్రతినిధి):**
జమ్మికుంట లో నిర్వహించే శ్రీరామ హనుమాన్ శోభాయాత్ర ను విజయవంతం చేయాలని హిందూ ఉత్సవ కమిటీ పిలుపునిచ్చారు. జమ్మికుంట పట్టణంలో హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఈనెల 17 శనివారం సాయంత్రం 5:00 గంటల నుండి శ్రీ రామ హనుమాన్ శోభాయాత్ర కార్యక్రమం పంచముఖ హనుమాన్ దేవస్థానం నుండి ప్రారంభమై స్థానిక విశ్వేశ్వర దేవాలయం (బొమ్మల గుడి )వరకు వివిధ సాంస్కృత కార్యక్రమాలతో(ఒగ్గడోల ప్రదర్శన, అంజలి డాన్స్ అకాడమీ వారిచే భరతనాట్యాలు, మహిళలచే కోలాటాలు, మహిళచే బ్యాండు వాయిద్యాలు) తో కొనసాగుతుందని,స్థానిక గాంధీ చౌరస్తాలో స్వామీజీలు ప్రవచనం వుంటాయని, శోభయాత్ర అనంతరం హనుమాన్ మాలధారణ స్వాములకు అల్పాహారం శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల లో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ శోభాయాత్ర కు భక్తులు,ప్రజలు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పురోహితులు సముద్రాల ప్రసాద్ ఆచార్యులు, కపర్తి శర్మ, బిజెపి పట్టణాధ్యక్షుడు కొలకాని రాజు, సంపెల్లి సంపత్ రావు,సామల ప్రతాపరెడ్డి, మునిగంటి ప్రకాష్ రెడ్డి, ఆకుల రాజయ్య, బచ్చు శివన్న, ప%శీ%తాటి రవీందర్ పొనగంటి రవికుమార్ (పీజేఆర్), ఉడుగుల మహేందర్, కొండ్ల నగేష్, మరి అవినాష్, సంద మహేందర్, కైలాస కొట్టి గణేష్, ఎగ్ ని చందు, యమసాని సమ్మయ్య, దాసరి రవీందర్, బుర్ర శివయ్య, ఎక్కటీ శ్రీధర్, ఎక్కడి శ్రీనివాస్, గుడ్ల రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న ట్యాబ్ ను తిరిగి బాధితురాలికి అప్పగించిన సుబేదారి పోలీసులు



**హనుమకొండ మే13(మనవార్త ప్రతినిధి):**హనుమకొండ లోని స్నేహ నగర్ కి చెందిన గుగులోతు. రిషిక అనే విద్యార్థిని నిన్నటి రోజు అనగా 12/5/25 సోమవారం రోజున హైదరాబాదులో ఐ పి మాట్ పరీక్ష రాసి మంగళవారం రోజు మధ్యాహ్నం హైదరాబాదు నుండి హనుమకొండ వరకి ఆర్టీసీ బస్ లో ప్రయాణం చేసి సుబేదారి బస్టాప్ వద్ద బస్సు దిగి ఇంటికి చేరుకునే లోగా తన వెంట తీసుకువచ్చిన ట్యాబ్ కనిపించలేదు. వెంటనే సుబేదారి పోలీస్ స్టేషన్ కి వెళ్లి సుబేదారి ఇన్స్పెక్టర్ పి. సత్యనారాయణ రెడ్డికి దరఖాస్తు చేయగా సుబేదారి ఎస్సై రామారావు మరియు కానిస్టేబుల్ లియాఖత్ ఆలీ లు వెంటనే స్పందించి గుగులోతు. రిషిక పోగొట్టుకున్న ట్యాబ్ ను త్వరతగతిన చేదించి బాధితురాలికి అప్పగించినది.

## వేములవాడ రాజన్న ఆలయం మూసివేత ఇప్పట్లో లేనట్లే



**-రాజన్న ఆలయంపై వస్తున్న వదంతులను నమ్మకండి..**
**-భీమేశ్వర ఆలయంలో సౌకర్యాలు ఏర్పాటు చేసిన తర్వాతే పునర్నిర్మాణ పనులు.**
**-మీడియా సమావేశంలో ఆలయ ఈవో వినోద్ రెడ్డి....**

**వేములవాడ మే 13 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)**
దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయ పునర్నిర్మాణ ఏర్పాట్లపై ఆలయ ఈవో వినోద్ రెడ్డి మీడియా సమావేశంలో మంగళవారం క్లారిటీ ఇచ్చారు. వచ్చేనెల జూన్ 15న ఆలయం మూసి వేస్తున్నట్లు వస్తున్న వదంతులను ఎవరు కూడా నమ్మవద్దని, అది కేవలం అపోహలు మాత్రమేనని ఆయన కొట్టి పారేశారు. రాజన్న ఆలయ పునర్నిర్మాణ పనులు చేపడితే ముందుగా వచ్చేటటువంటి భక్తులకు భీమేశ్వర ఆలయంలో సకల సౌకర్యాలు ఏర్పాటు చేసిన తర్వాతే అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని వివరించారు. శృంగేరి పీఠాధిపతి అనుమతులు, దేవాదాయ ధర్మదాయ శాఖ సలహాలు సూచనలు, రాష్ట్ర ప్రభుత్వ తోడ్పాటు, స్థానిక ఎమ్మెల్యే కృషితో ఆలయాన్ని సర్వంగ సుందరంగా తీర్చిదిద్దబోతున్నట్లు దీనికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఆలయ నిర్మాణ పనులు ఎప్పుడు చేపడతామన్నది మరికొద్ది రోజుల్లోనే మీడియా ముందు స్పష్టత ఇస్తామని ఆయన వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి తో పాటు ఆర్కిటెక్ట్ సూర్యనారాయణ మూర్తి, ఆలయ కార్యనిర్వాహక ఇంజనీర్ రాజేష్, ప్రధానార్చకులు మరియు ఇన్చార్జి స్థానాచార్యులు ఉమేష్, ఉప ప్రధాన అర్చకులు శరత్ పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మ ఆలయంలో చోరీ..

**జమ్మికుంట, మే 13( మన వార్త ప్రతినిధి):**
జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామంలోని రేణుక ఎల్లమ్మ ఆలయంలో చోరీ జరిగింది. గౌడ సంఘం అధ్యక్షుడు ఓల్లాల భాస్కర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ వరంగ%శీ%టి రవి తెలిపారు. సిఐ వివరాల ప్రకారం జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామంలోని రేణుక ఎల్లమ్మ ఆలయంలో మంగళవారం గుర్తుతెలియని వ్యక్తులు రేణుక ఎల్లమ్మ ఆలయం గేటు తాళం పగలగొట్టి వుందని గమనించిన పల్లెర్ల కొమురయ్య గౌడ సంఘం అధ్యక్షుడికి ఫోన్ ద్వారా తెలపగా గౌడ సంఘం అధ్యక్షుడు వెంటనే తాను గుడి దగ్గరికి వెళ్లి చూసేసరికి అమ్మవారికి వేసిన పుస్తెలతాడు, ముక్కుపుడక, చెవి రింగులు మరియు వెండిమట్టలు కనిపించడం లేదని మరియు హుండీ తాళం పగలగొట్టి ఉన్నదని వాటి విలువ సుమారు రూ 50000 ఉంటుందని వాటిని ఎవరూ లేని సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనం చేశారని అనుమానం గా ఉ ందని భాస్కర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు